


# క్రీస్తు అధికారం

**మూల వాక్యము:-**

**మత్తయి 28:18** ఆయన దేవాలయములోనికి వచ్చి బోధించు చుండగా ప్రధానయాజకులును ప్రజల పెద్దలును ఆయనయొద్దకు వచ్చిఏ **అధికారమువలన** నీవు ఈ కార్యములు చేయు చున్నావు? ఈ అధికారమెవడు నీకిచ్చెనని అడుగగా

**మత్త 28:18** అయితే యేసు వారి యొద్దకు వచ్చి పరలోకమందును భూమి మీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది.......

**ముందు మాట:**

యేసు సర్వాధికారి.(**రోమా9:5**), సమస్తము ఆయన మూలముగా కలిగినది(**యోహాను**1:2). ఆయన మాట చేత(**హెబ్రీ1:3**) మరియు ఆయన చేతి చేత కలిగినది. ఆయన అనుమతి లేనిదే ఒకని వెంట్రుక ఒకటి అయినను నేల రాలదు. (మత్తయి10:29)ఆయనకు వేరుపడి ఎవరు ఏమిచేయలేరు.(యోహాను15:5). సృష్టి అంతా ఆయన అధికారము క్రింద నడపబడుచున్నది. **(Iకోరింథ15:27,28)** మనము ఆయన ప్రేమను మరియు ఆయన అధికారమును అర్ధం చేసుకోవడంలో విఫలమవుతున్నాము.

ఆయనతన అధికారమును ఆయన బిడ్డలమైన మనకు ఆయన నామములో ఇచ్చాడు. మనము సేవ చేయాలంటే, యేసు క్రీస్తు వారు చేసిన, నేర్పిన సేవ మనము చేయాలంటే ఆనామములోని అధికారాన్ని మన సేవా జీవితంలో మనము వాడుకోగలగాలి. ఆయన సర్వాధికారాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నిద్దాం.

**1. భూమ్యాకాశముల పైన అధికారం:-**

**మత్త 28:18** అయితే యేసు వారి యొద్దకు వచ్చి పరలోకమందును భూమి మీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది.

**2. వ్యాధి, బాధ, రోగముల పైన అధికారం:-**

**మార్కు 3:15** వారు తనతో కూడ ఉండునట్లును దయ్యములను వెళ్లగొట్టు అధికారము గలవారై సువార్త ప్రకటించుటకును వారిని పంపవలెనని ఆయన పండ్రెండు మందిని నియమించెను.

**3. దయ్యముల మీద అధికారం:-**

**మార్కు 1:27** అందరును విస్మయమొంది ఇదేమిటో? యిది క్రొత్త బోధగా ఉన్నదే ఈయన అధికారముతో అపవిత్రాత్మలకును ఆజ్ఞాపింపగా అవి ఆయనకు లోబడుచున్నవని యొకనితో ఒకడు చెప్పుకొనిరి.

### 4. సర్వజనుల మీద అధికారం:-

**యోహా 17:2** నీ కుమారుడు నిన్ను మహిమపరచునట్లు నీ కుమారుని మహిమపరచుము. నీవు నీ కుమారునికిచ్చిన వారికందరికిని ఆయన నిత్యజీవము అనుగ్రహించునట్లు సర్వ శరీరుల మీదను ఆయనకు అధికారమిచ్చితివి.

### 5. తీర్పు తీర్చే అధికారం:-

**యోహా 5:27** మరియు ఆయన మనుష్య కుమారుడు గనుక తీర్పు తీర్చుటకు అధికారము అనుగ్రహించెను.

### 6. పాపములు క్షమించే అధికారం:-

**మత్త 9:6-8** అయినను పాపములు క్షమించుటకు భూమి మీద మనుష్య కుమారునికి అధికారము కలదని మీరు తెలిసికొనవలెను అని చెప్పి ఆయన పక్షవాయువు గల వాని చూచి నీవు లేచి మంచ మెత్తికొని నీ యింటికి పొమ్మని చెప్పగా వాడు లేచి తన యింటికి వెళ్లెను. జనులు అది చూచి భయపడి, మనుష్యులకిట్టి అధికారమిచ్చిన దేవుని మహిమపరచిరి.

### 7. ప్రాణం పెట్టే అధికారం:-

**యోహా 10:18,19** ఎవడును నా ప్రాణము తీసికొనడు; నా అంతట నేనే దాని పెట్టుచున్నాను; దాని పెట్టుటకు నాకు అధికారం కలదు, దాని తిరిగి తీసికొనుటకు నాకు అధికారము కలదు; నా తండ్రి వలన ఈ ఆజ్ఞ పొందితిననెను. ఈ మాటలను బట్టి యూదులలో మరల భేదము పుట్టెను.

### 8. అధికారముతో కూడిన బోధ:

**మత్తయి 7: 29** ఏలయనగా ఆయన వారి శాస్త్రులవలె కాక అధికారముగలవానివలె వారికి బోధించెను.

### ముగింపు:-

**యోహా 2:5** ఆయన తల్లి పరిచారకులను చూచి ఆయన మీతో చెప్పునది చేయుడనెను.

సృష్టి అంతా,తల్లితోసహా ఆయన అధికారానికి లోబడుతుంది. మనము తప్ప. ఆయన అధికారాన్ని ప్రపంచానికి పరిచయం చేయాల్సిన మనము సాతాను పన్నిన ఉచ్చులలో చిక్కుకొని సాతానుకు బానిసగా మారిపోతున్నాం ఆయన అధికారానికి లోబడి అధికారి అవుతారో- సాతానుకి బానిస అవుతారో మీ చేతుల్లోనే.

**ఉదా: యేసు క్రీస్తు కొండ ఎక్కి పిలిచిన 12 మంది శిష్యులలో ఒక్క ఇస్కరియోతు యూదా తప్ప మిగిలిన 11 మంది యేసు క్రీస్తు తో కలిసి తీర్పు తీర్చే అధికారాన్ని పొందుకున్నారు. కాని ఇస్కరియోతు యూదా మాత్రము దేవుని అధికారానికి లోబడక సాతాను అధికారానికి లోబడి చివరకు తీర్పు తీర్చే అధికారాన్ని కోల్పోయి తీర్పులోనికి రావలసి వచ్చింది.**